(కథ)

# ఆడతరి

**- సోమంచి ఉషారాణి**



మనవడి మెడలో వేసింది ప్రేమగా

"అమ్మా ! వెడదామా ? వచ్చాడు కొడుకు వేణు

తలూపి, తన పెట్టె పట్టుకుని అతని వెనకే నడిచింది శాంతమ్మ. హరిత బయటకే రాలేదు. మౌనంగా ఆటో ఎక్కిందావిడ, ఆటోలో కూడా ఏదో పరాయివాళ్ళలా కూర్చున్నారు. కానీ ఒకరినొకరు చూసుకోలేదు, మాట్లాడుకోలేదు తల్లీకొడుకులు.

సికింద్రాబాద్ స్టేషన్ నుండి హైదరాబాద్ వస్తుంటే సికింద్రాబాద్ కేంద్రకారాగారం వస్తుంది. దానికన్నా ముందు 'హోమ్ ఫర్ ది ఏజ్డ్' అని గేటు మీద అక్షరాలు చెక్కిఉంటాయి. దానికీ అంటే హోమ్ (జైల్) ఫర్ ది ఏజ్డ్ కి 'కేంద్రకారాగారము సికింద్రాబాద్' కి పెద్ద తేడా ఏమి లేదనిపిస్తుంది. నేరం చేసిన వాళ్ళు జైలు కెళ్ళినట్లే పిల్లల్ని కని,పెంచడమనే మహా నేరం చేసి హోమ్‌కెడతారు మరి కొందరు! లేకుంటే వృద్ధాశ్రమాల అవసరం ఏముంది?

ఆశ్రమంలో తల్లిని చేర్పించి, 'అప్పుడప్పుడు వస్తూ ఉంటాను. ఏమైనా అవసరమైతే ఫోన్ చేయి అని మాట మాత్రమైనా చెప్పకుండా వెళ్ళిపోయాడు వేణు. కరడు కట్టిన గుండెతో మౌనంగా, నిమిత్త మాత్రురాలిలా నిలబడిపోయింది శాంతమ్మ.

అమ్మా! బామ్మ ఎక్కడకెడుతోందీ బట్టలు సర్దుకుంటూ కళ్ళుతుడుచుకుంటోంది? ముద్దుగా అడుగుతున్న చిన్నూని కసురుకుంటూ,

వెళ్ళి మీ బామ్మనే అడుగు, అంది హరిత.

చిన్నూ చిన్ని చిన్ని అడుగులు వేసుకుంటూ, బామ్మ దగ్గరికి వెళ్ళి, బామ్మా! ఊరెడుతున్నావా? మళ్ళీ ఎప్పుడొస్తావు? " అడిగాడు ముద్దుగా

శాంతమ్మకి కడుపు చెఱువై, దుఃఖం ముంచుకొచ్చింది. కన్నీటి కాల్వలకు అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నిస్తూ, మనవడిని ముద్దాడి "నువ్వు బాగా చదువుకొని పెద్దవాడివయ్యాక వస్తాను " అని ఇన్నాళ్ళుగా దాచిపెట్టిన తన బంగారు గొలుసు

నీకు ఆడపిల్లపుట్టిందనీ , పదకొండోరోజు బారసాల

చేసుకుంటారా? అని మీ మావగారు ఉత్తరం వ్రాశారు. '' కొడుకురాగానే మూతి తిప్పుతూ చెప్పింది పార్వతి. ఆడపిల్ల పుట్టడం ఆవిడకి నచ్చలేదు.

"బారసాలా లేదు, గీరసాలా లేదు. నాకు సెలవు లేదన్నానని వ్రాసి పడేయ్. నేను క్యాంపు కెదుతున్నాను. పదిరోజులదాకా రాను అని కృష్ణకాంత్ విసురుగా లోపలికి వెళ్ళి బట్టలు సర్దుకోసాగాడు.

**షోయబుల్లాఖాన్**

12-10-1920న ప్రముఖ పత్రికా రచయిత, దేశభక్తుడు షోయబుల్లాఖాన్ జన్మించాడు. నిజాం ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ ఈయన రచనలు చేసినందుకు 'తేజ్, 'రయ్యత్' అనే పత్రికలను నిజాం ప్రభుత్వం నిషేధించింది. 'ఇమ్రోజ్' అనే పత్రికను స్వయంగా నెలకొల్పాడు. నిజాం ప్రభుత్వం, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థను రజాకార్ల దుండగాలను అకృత్యాలను విమర్శిస్తూ రాసినందుకు రజాకార్లు ఆయనను తుపాకులతో కాల్చి, కత్తులతో చేతులు నరికి చంపారు. 21-8-1948 న మరణించాడు.

పోయిందాయనకి. ఆవిషయం భార్యకి చెప్పినా నమ్మదనో, ఆమె మనసు కూడా కష్టపెట్టడం ఎందుకనో ఊరుకున్నారాయన. ఒక ఆడదాని కడుపున పుట్టి, మరో ఆడదాన్ని కట్టుకుని, ఇంకో ఆడదానితో తిరిగే మగవాడు తనకి ఆడపిల్లపుడితే మాత్రం అసహ్యించుకుంటాడు, అదీ ఆడపిల్లపుట్టినా, మగపిల్లాడు పుట్టినా అందుకు కారకుడు మగాడే అని తెలిసి కూడా మూర్ఖంగా ప్రవర్తించడం సృష్టి వైచిత్రి!

హూ! ఇంటికి మహలక్ష్మిపుడితే తల్లీ కొడుకూ ఎలా మండిపడుతున్నారో? శంకర్రావుగారు నిట్టూర్చారు. పైకి ఏమీ అనే ప్రయత్నం చేయలేదాయన ఒక వేళ ఏమన్నా అన్నా రభస తప్ప ప్రయోజనమూ లేదు.

"అమ్మా! నేను క్యాంపుకెడుతున్నాను" అని విసురుగా వెళ్ళిపోయాడు కృష్ణ. మళ్ళీ ఎప్పుడొస్తావురా? పార్వతి మాట నోట్లోనే ఉండి పోయింది. అప్పటికే వెళ్ళిపోయాడతను.

"మీరేం మాట్లాడరేం? ఎక్కడికెడుతున్నావు? మళ్ళీ ఎప్పుడొస్తావు? అని అడుగవలసిన బాధ్యత మీకు లేదా? " భర్త మీద ఎగిరిపడింది

ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్లు నామీద అరుస్తావేం? మీరు నామాటంటే అంత గౌరవిస్తే బారసాలకే వెళ్ళేవాళ్ళు అని విసుక్కుని అక్కడి నుండి వెళ్ళిపోయారాయన వాదన పెంచడం ఇష్టంలేక

"పిల్లాడు క్యాంపులంటూ ఎంత కష్టపడుతున్నాడో అని లేదు బారసాలకెళ్ళే వారుట బారసాల! ఆడపిల్లకి బారసాలొకటి దండగ".

వెనక పార్వతి సణుగుడు వినబడినా పట్టించు కోలేదాయన కొడుకు ఉద్యోగానికి క్యాంపులుండవనీ, అతను ఎవరితోనో తిరుతుతున్నాడనీ కొడుకుని రెండు మూడు సార్లు మందలించినా ఉపయోగం లేకపోయింది. కొడుకు ఎవరిమాటా వినిపించు కోడనీ, తనచేయి దాటిపోయాడనీ అర్ధమై

కృష్ణ క్యాంపులో ఉన్నాడనీ, బారసాల ఇప్పుడు కుదరదనీ అత్తగారు వ్రాసిన ఉత్తరం చదివిన దగ్గరనుండీ సత్యవతి మనసు మనసులో లేదు

పావం భర్త తీరిక లేకుండా ఎంత కష్టపడుతున్నాడో తనుకూడా దగ్గరలేదు. అని జాలిపడిందే కానీ ఆడపిల్లపుట్టినందుకే బారసాలకి రాలేదనీ, సార్ధక నామధేయుడనీ ఊహించలేక పోయింది. మూడోనెల ఎప్పుడు వస్తుందా? ఎప్పుడెళ్ళి భర్తకి సేవలు చేస్తానా అనిఅమాయకంగా ఆలోచిస్తూ ఉండిపోయింది.

ఆడవాళ్ళ అయాయకత్వాన్నీ అనురాగాన్ని మగవాడు తనకునుకూలంగా మార్చుకుని అవకాశవాదిగా మారిపోవడంలో ఆశ్చర్యంలేదు ఇటువంటి ఆడవాళ్ళు ఉన్నంతకాలం!

అలా పుట్టిన ఆపిల్లకి పుట్టిన దగ్గరనుండీ అన్నీ ఎదురుదెబ్బలే! ఆపిల్లకి బారసాల ఆ తర్వాత కూడా జరగలేదు. శాంతమూర్తి అయిన సత్యవతి తన కూతుర్ని 'శాంతా' అని పిలుచుకునేది.

చంటిపిల్లని తేసుకువచ్చిన ఆమెకి మంగళ హారతులు ఇవ్వలేదు సరికదా పసిపిల్ల ఇంటికి వచ్చిందన్న సంతోషమే లేదు ఎవరికీ

"ఎలా ఉన్నావమ్మా?" అని శంకర్రావుగారు అయినా పలకరించారు కానీ పార్వతి అటువేపే

చూడలేదు.

సత్యవతి మొదట చిన్నబోయినా, సర్దిచెప్పుకుని తన పని చేసుకోసాగింది. కృష్ణ వచ్చాక సంబరంగా ఎదురెళ్ళింది.

“ఎలా ఉన్నారు? ఏమిటింత చిక్కిపోయారు? మన అనురాగాల తొలివంటని చూడాలని పించలేదా? ” అంది బుంగమూతి పెట్టి.

“సారీ సత్యా! ఈ మధ్య క్యాంపులెక్కువై పోయాయి. నువ్వు కూడా లేవని ఒప్పుకున్నాను. వేళకి నిద్రాహారాలుండవుమరి! నువ్వు వచ్చావుగా ! ఇంక తగ్గించుకుంటాను. సరేనా? “అన్నాడు సత్యవతి బుగ్గ మీద చిటికేస్తూ. ఇటువంటి భర్తలకి భార్యల్ని పడగొట్టడం వెన్నతో పెట్టిన విద్య. ఆమాత్రానికే కరిగిపోయి ఇన్నాళ్ళూ భర్తతననీ, పిల్లనీ చూడడానికీ రాలేదన్న విషయాన్ని అవలీలగా ఆవలకు నెట్టేసి, తమ తొలివలపు పంటని ఆనందంగా చూపించిం దతనికి !

తన అయిష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ, “చంటిపిల్లల్ని ఎత్తుకోవడం నాకు చేతకాదు బాబూ! చాలా అందంగా ఉంది నీలానే! “నవ్వాడు కసిగా!

ఆమాత్రానికే మురిసి పోతూ“మన చిట్టి తల్లికి పేరేం పెడతాం అంది సత్యవతి సంబరంగా

“నీ ఇష్టం! నువ్వు ఏ పేరు పెడితే కాదంటాను? సరే! స్నానం చేసివస్తాను వడ్డించేయ్! ఆకలి దంచేస్తోంది” అని బాత్‌రూమ్‌లో దూరాడు. పాపం భర్తకి ఎంత ఆకలిగా ఉందో! తను అనవసరంగా కబుర్లు చెబుతూ కూర్చుంది. అని తనని తాను తిట్టుకుని వడ్డించడానికి వంటింట్లోకి వెళ్ళింది సత్యవతి

అప్పటినుంచి బిడ్డమీద తనకున్న అయిష్టాన్ని భార్యకి తెలియకుండా తిప్పికొడుతూ, తను తిరుగుళ్ళకి క్యాంపులని పేరుపెట్టి ఇష్టం వచ్చినట్లు తిరుగుతూ ఎంతో కష్టపడి పోతున్నట్లు మాట్లా డేవాడు. కృష్ణ మాటల్లోని టెక్నిక్‌ని కనిపెట్టే తెలివితేటలు సత్యవతికి లేవని కృష్ణకీ తెలుసు. అలా తిరిగి వచ్చినప్పుడల్లా ఏ గాజు గాజులో, పూసల సెట్లో తెచ్చిచ్చేసరికి అతనికి తనమీద ఎంత ప్రేమో! అని పొంగిపోయేది.

ఆడపిల్ల పుట్టిందని అత్తగారు సాధించినా అలసిపోయి వచ్చిన భర్తకి చెప్పడమెందుకని తనే సర్దుకుపోయేది. పాపాయి ముచ్చట్లన్నీ మావగారితో చెప్పి మురిసిపోయేది.

ఈ అమాయకురాలిని ఆభగవంతుడే రక్షించాలి' అని ఆయన ఓపిగ్గా విని, ఆ ఆనందంలో తనూ పాలు పంచుకునేవారు.

అలా కన్నతండ్రి అనాదరణకి గురైన శాంతకి స్కూల్లో చేరే వయసొచ్చింది. శంకర్రావుగారే అక్షరాభ్యాసం చేయించి మంచి కాన్వెంట్‌లో చేర్పించారు.

ఆడపిల్లకి అంత డొనేషన్ కట్టి, ఫీజులు కడుతూ కాన్వెంటెందుకు? ఏ గవర్నమెంటు స్కూల్లోనో చేర్చాల్సింది, ‘అని తండ్రి దగ్గర గొణిగాడు కృష్ణ. ఆయన వినిపించుకోలేదు.

గట్టిగా నవ్వినా, మాట్లాడినా కృష్ణ కోపంగా చూసేవాడు, దానితో శాంతకిమాట్లాడటం తగ్గిపోయింది. సార్ధక నామధేయురాలిలా మౌనంగా ఉండిపోయేది. ఏమైనా అడిగితేనే సమాధానం చెప్పేది. లేకపోతే చదువుకుంటూ కూర్చునేది. ఎన్ని మార్కులొచ్చాయో చూడకుండానే రిపోర్టుమీద సంతకం చేసేవాడు. తండ్రి అభినందనకోసం ఎదురు చూసేది శాంత.

శాంతకి భరతనాట్యం నేర్చుకోవాలని ఉండేది! ఆ రోజుల్లో టీ.వీ.లో ఇన్ని ఛానల్సు ఉండేవి కావు, ఈ పిచ్చి గంతులూ లేవు, ఎప్పుడైనా సినిమాల్లోనూ, టీవీలోనూ భరత నాట్యం వస్తే కళ్ళప్పగించి చూసేది ఒకసారి తల్లిచేత తండ్రి నడిగించింది శాంత.

**వైట్‌హౌస్**

13-10-1792న అమెరికా అధ్యక్షుని నివాస గృహం 'వైట్ హౌజ్' కు శంకుస్థాపన జరిగింది. నిర్మాత జేమ్స్ హోబన్. దీని వైశాల్యం 18 ఎకరాలు. నిర్మాణానికి 8 సం॥లు పట్టింది. గచ్చకాయ రంగురాతి తో నిర్మించబడిన ఈభవనాన్ని ప్రెసిడెంట్స్ హౌజ్‌అనీ, ప్రెసిడెంట్స్ పాలెస్‌అనీ పిలిచే వారు. వాషింగ్‌టన్ పై బ్రిటిష్ వారిదాడిలో భవనాన్ని దహనం చేసినప్పుడు చాల చోట్ల నల్ల మచ్చలు ఏర్పడ్డాయి. ఈ మచ్చలను తొలగించటానికి భవనానికి తెల్లటి రంగు వేయబడింది.

"అమ్మాయి డాన్సునేర్చుకుంటుందిటండీ! " అంది సత్యవతి మెల్లిగా.

"ఛస్ ! బుద్ధిగా చదువుకోక ఆడపిల్లకి ఈ డాన్సులెందుకు అది కాదు సత్యా! స్టేజెక్కి గంతులేస్తే పెళ్ళవుతుందా? మన పరువు ఏమౌతుంది? నువ్వే ఆలో చించు?" మొదట కస్సుమన్నా తరువాత నిర్ణయాన్ని భార్యకి వదిలేస్తున్నట్లు తప్పించుకున్నాడు.

**ప్రపంచ ఆహారదినోత్సవం**

1979 నుండి అక్టోబర్ 16న ప్రపంచ ఆహర దినోత్సవాన్ని జరుపుకోవాలని యు.ఎన్.ఓ తీర్మానం. ప్రపంచంలో సగటున ప్రతి మనిషికి సం॥333 కిలోల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఈ లభ్యత ప్రపంచమంతా సమానంగా లేదు. మన దేశంలో తలసరి ఆహర ధాన్యాల ఉత్పత్తి సంవత్సరానికి 204 కేజీలు. విత్తనాల అవసరాలకు నిలువ ఉంచినప్పుడు జరిగే నష్టాలను తీసివేయగా తలసరి లభ్యత 184 కిలోలు.

'శాంతకి అది కుదరని పని అని అర్థమైపోయింది. తాతగారుకూడా అంత ఇంట్రస్టుచూపించలేదు. నాయనమ్మ సరేసరి!

స్కూల్లో ఆటలమీద తన దృష్టిని సారించింది శాంత. ఆటల్లో ఫస్ట్ వచ్చేది. ఏగేమ్‌లో అయినా ఆమెని ఓడించడానికి మిగతా పిల్లలు ప్రయత్నించేవారు, పోటీపడేవారు.

శాంతకి తమ్ముడు పుట్టడంతో సత్యవతికి శాంతకబుర్లు వినే తీరిక ఉండేది కాదు. తండ్రి ఎప్పుడు తమ్ముణ్ణే ముద్దు చేసేవాడు. నాయనమ్మ కూడా మనవడు పుట్టాక వాడిని తెగ ఎత్తుకుని ముద్దులాడేది.

చిన్నబోయిన శాంత ముఖం చూసి తాతగారు ఆమె స్కూలు కబుర్లన్నీ చెప్పించుకుని ఓపిగ్గా వినేవారు ఉత్సాహంగా చెబుతున్న శాంతని ప్రోత్సహించేవారు. అందుకే తనకు వచ్చిన బహుమతులన్నీ మొదట ఆయనకే చూపేది.

'పేరంట్స్ డే' కి మొదట తల్లి వచ్చేది. తమ్ముడు పట్టాక తల్లికూడా రావడం మానేయటంతో ఆమెకి చాలా కష్టం వేసింది.

రాష్ట్రస్థాయి క్రీడల పోటీకి తమ స్కూలు తరపున శాంతని పంపడానికి నిర్ణయించారు కాన్వెంట్ వాళ్ళు. తల్లిదండ్రుల అనుమతి కోసం ఇంటికి లెటరు పంపించారు.

'ఛీఛీ! ఆడపిల్లేంటి? ఆటల పోటీలంటూ ఊరేగడమేమిటి? నేను ససేమిరా ఒప్పుకోనని" నానా గొడవా చేశాడు కృష్ణ.

సత్యవతికి కూడా ఆమాటలు నిజమేననిపించటంతో శాంత ఉత్సాహం మీద నీళ్ళు చల్లినట్లయింది. కన్నీళ్ళు పెట్టుకోకడం తప్ప తల్లిదండ్రుల్ని ఎదిరించడం ఆమెకి అలవాటు లేదు మరి!

శంకర్రావుగారు నచ్చ జెప్పబోయినా మిగతా వాళ్ళదే మెజారిటీ కావడంతో లాభం లేకపోయింది. అప్పటినుంచీ శాంత ఆటలే వదిలేసుకుంది. చదువులోనూ డల్ అయిపోయింది.

'మంచి మార్కులు రాకపోతే చదువు మాన్పించేస్తానని" తండ్రి బెదిరించడంతో కష్టపడి చదవడానికి ప్రయత్నించేది కానీ చదివినవన్నీ మర్చిపోయేది. పరీక్ష సమయానికి జ్ఞాపకం వచ్చేవికావు.

అలా చదువులోనూ వెనకబడిపోవడంతో చదువు మానిపించేశాడు కృష్ణ. ఇంట్లో పనంతా ఆమె నెత్తిన పడింది. నాయనమ్మకి ఒళ్ళు బాగుండకపోవడం, తల్లి అనారోగ్యం ఇంటెడు చాకిరీ ఓపిగ్గా చేసేది.

తమ్ముడు రవి ఆమె మీద అథారిటీ చేసేవాడు, కొట్టేవాడు, ఆమె మౌనంగా అన్నీ భరించేది. ఏదైనా వస్తువు పాడుచేసినా తండ్రి రాగానే అక్కేపగలకొట్టిందని కంప్లైంట్ చేసి తిట్టించేవాడు.

అందరి గారాబంతో సరిగా చదువుకోకపోయినా తండ్రి ఏమీ అనకపోవడం శాంతికి బాధ కలిగించేది.

కృష్ణ ఇష్టం వచ్చినట్లు తిరిగిన తిరుగుళ్ళకి ఫలితం అతనితో పాటు అతని భార్యకూడా అనుభవిస్తోంది. ఏవో మందులు మింగుతూ డాక్టర్ల చుట్టూ తిరుగుతూ ఇల్లు, ఒళ్ళూ గుల్లచేసుకున్నారు.

కృష్ణ ఏదో ఆఫీసుకి వెళ్ళివస్తున్నాడుకానీ సత్యవతి ఎప్పుడు మూలుగుతూ మంచం మీద పడి ఉండేది ఆమెకి పిల్లలమీదేకాదు అన్నిటిమీదా ఉత్సాహం

తగ్గిపోయింది. ఇంత బాధపడుతున్నా భర్తగురించి చెడుగా అనుకోవటానికి గానీ ఆలోచించడానికి గానీ ఆమెకి మనసొప్పేదికాదు. అంతా తనఖర్మ అనుకునేది పిచ్చి సత్యవతి !

శాంత పెళ్లికూడా ఆమె ఇష్టప్రకారం జరగలేదు ఎవరో దూరపు చుట్టాలు శాంత నెమ్మది పనితనం చూసి తమ వెర్రి బాగుల కొడుక్కి కానీ కట్నం తీసుకోకుండా చేసుకుంటామని వచ్చారు.

ఎలాగో ఒకలాగ 'ఆడ' పిల్లను వదిలించుకోవాలనుకునే కృష్ణ ఈపెళ్లికి వెంటనే ఒప్పుకున్నాడు. సత్యవతికి ఇష్టం లేకపోయినా భర్తని కాదనే శక్తిలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో శాంత తలవంచింది. అలా వంచిన తల తిరిగి ఎత్తే సందర్భమే రాలేదామెకు.

భర్త గుర్నాధం వెర్రిముర్రి చేష్టల్ని భరించి, అతన్ని మామూలు మనిషిని చేయాలన్న ప్రయత్నాలు ఫలించలేదు సరికదా 'ఆ వెర్రివాడితో ఏల అవస్థపడతావు? తనకి లొంగిపొమ్మని బావగారి వేధింపులు ఎక్కువయ్యాయి. అత్తగారి సాధింపులు సరేసరి!

మావగారి చాదస్తాలూ, ఆడపడుచు అదిలింపులూ, మరిదిగారి మందలింపులూ ఇన్ని కష్టాల మధ్యలో నెల తప్పడం ఆమెకి రవ్వంత ఊరటనిచ్చింది. అందరి నోళ్ళూ మూయించే అవకాశం వచ్చిందనుకుందేకానీ మరింత అనుమానాలకి దారితీస్తుందని ఊహించలేదు. అన్ని అవమానాలనీ దిగమింగి కొడుక్కి జన్మనిచ్చింది.

కొడుకుని ఎంతో ప్రేమగా పెంచి పెద్ద చేసింది. ఎవరేమన్నా కొడుక్కి ఏ లోటూ జరగకుండా, కొడుకు చిన్నబుచ్చుకోకుండా ఉండాలని కాయ కష్టం చేసి, హాస్టల్‌లో పెట్టి చదివించింది. ఎవరింట్లో ఏఅవసరం వచ్చినా వాళ్ళకి సాయం చేస్తూ వాళ్ళిచ్చే తృణమో, పణమో తీసుకుని కొడుక్కి పంపేది.

తనుపడే కష్టం కొడుక్కి తెలియకూడదని సెలవుల్లో కూడా ఇంటికి రావద్దని చెప్పాలనుకునేది కానీ ఇంటికి రాక ఎక్కడికి వెడతాడనీ, కష్టసుఖాలు తెలుసుకుంటే మంచిదనీ ఊరుకునేది. కొడుకు సెలవులకు వచ్చినన్నాళ్ళు ఆప్యాయంగా ఇష్టమైనవి వండి పెట్టేది. కావలసినపుడు డబ్బు అడగడం తప్ప తల్లి కష్టాన్ని పట్టించుకున్నట్లు కనబడేవాడు కాదు వేణు.

★ ★ ★

వేణు పెద్దచదువులు చదువుకుని, మంచి ఉద్యోగం సంపాదించుకున్ననాడు తన కలలకు నిజమయ్యాయని జీవితంలో మొదటిసారి సంతోషంతో పొంగిపోయింది తన భర్తని తీసుకుని కొడుకు ఉద్యోగం వచ్చిన ఊరికి వెళ్ళి, ప్రేమగా వండి పెడుతూ, కొడుక్కి మంచి సంబంధం చూసి పెళ్ళి చేయాలనీ, మనవలతో ఆడుకోవాలని ఆశపడింది శాంతమ్మ

తను ఉద్యోగం చేసే ఊళ్ళో అద్దెలెక్కువని తల్లి దండ్రుల్ని తీసుకు రాకపోవటమే కాక తను ఎవరో అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నానని ఉత్తరం వ్రాసి పడేసాడు.

ఆఉత్తరం చూసి శాంతమ్మ మొదటిసారిగా కుంగిపోయింది వెన్నువిరిగినట్టు వంగిపోయింది.

చిన్నప్పటినుంచీ ఎన్నో కష్టాల్నీ, అవమానాల్ని ఎదుర్కొన్న శాంతమ్మ గుండెదిటవు చేసుకుంది. కొడుకు పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని మనసారా ఆశీర్వదించింది.

శాంతమ్మ భర్త అనారోగ్యంతో మంచం పట్టడంతో అతనికి సేవలు చేస్తూ. కొడుకు సంసారం ఎలా ఉందో చూడాలన్న కోరిక మనసులోనే అణుచుకుంది. భర్త చనిపోవడంతో శాంతమ్మ

**పికాసో జయంతి**

అక్టోబర్ 25, 1881న పాబ్లో రుఐజీ పికాసో స్పెయిన్‌లో జన్మించాడు. పారిస్‌లో స్థిరపడ్డాడు. 'క్యూబిజం' ఆరంభకులలో ఒకడు. ఈయన చిత్రించిన 'గేర్నికా' చిత్రం గొప్పపేరు పొందింది. ఫ్రెంచికమ్యూనిష్టు పార్టీలో సభ్యుడు. పికాసో చిత్రించిన పావురం చిహ్నం ప్రపంచ శాంతికి సంకేతమైంది. 'ఉద్యానవనంలో కూర్చున్న స్త్రీ' అనే చిత్రం సుమారు 420 కోట్ల రూపాయలకు అమ్ముడైంది. మరో చిత్రం పదేళ్ళ క్రితమే 230 కోట్లకు అమ్ముడు పోయింది.

అతని కర్మకాండలకు వచ్చిన కొడుకుతో వెడదామనుకుంది.

కొడుకు మాటవరసకు కూడా తనతో రమ్మనక పోవడం ఆమె ఆశ నిరాశైంది. తనే నోరు తెరిచి అడిగింది.

"బాబు !నేనూ నీతో వచ్చేస్తాను ఇంకవిక్కడ ఏం ఉంది? నీకూ మీఆవిడకీ వండి పెడుతూ మనవల్ని చూసు కుంటాను."

వేణు హరితకేసి చూశాడు. హరిత భర్తని పక్కకి పిలిచి, రానివ్వండి ఇంట్లో పనిమనిషికి అయ్యే ఖర్చులు తప్పుతాయి లోకానికి కన్నకొడుకు, కోడలు వదిలేశారన్న నిందమనకి తప్పుతుందిఅని అత్తగారిని అత్తగారిగా చూడలేని అహంభావంతో చెప్పింది.

ప్రేమ మైకంలో పెళ్ళాం చెప్పినదానికి తలాడించే వేణులాంటి వాళ్ళు ఉన్నంతవరకూ హరితలాంటి కోడళ్ళూ , శాంతమ్మలాంటి అత్తగార్లూఉంటూనే ఉంటారు. ఇంటి పనంతా తనమీద వేసి, కొడుకు, కోడలు హాయిగా తిరుగుతుంటే సంతోషించిందేకాని ఒక్కమాట అయినా ఆప్యాయంగా మాట్లాడటంలేదని చిన్న బుచ్చుకొలేదు.

జరిగిన గతమంతా కళ్ళముందు తిరుగుతుంటే కళ్ళు తిరిగి క్రింద పడిపోయింది శాంతమ్మ. ఆమెనే పరిశీలిస్తూ అక్కడే కూర్చున్న సుందరమ్మ గబుక్కున లేచి, అక్కడున్న అధికారికి తెలియజేసింది.

శాంతమ్మ ముఖం మీద నీళ్ళు జల్లి లేపి, ఆమె తేరుకోవటానికి వేడి వేడిగా టీ ఇచ్చారు. టీ త్రాగాక శాంతమ్మ తేరుకుంది.

"సుందరమ్మా! ఆమెని నీ గదిలోకి తీసుకెళ్ళి విశ్రాంతి తీసుకోనీ! నీ ప్రశ్నలతో ఆమెను వేధించకు సుమా ! " అంటూ నవ్వుతూ వెళ్ళిపోయారాయన

"సుందరమ్మతో కలసి శాంతమ్మ తన మంచం దగ్గరికి వచ్చింది తన పెట్టె అక్కడ షెల్ఫ్‌లో పెట్టుకుని, మంచం మీద కూర్చుని సుందరమ్మని చూసి స్నేహంగా నవ్వింది.

**ఐక్యరాజ్య సమితి దినోత్సవం**

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సహకారం కోసం 1920లో నానాజాతి సమితి స్థాపించబడింది. కాని కొన్ని అగ్రరాజ్యాలు నానాజాతి సమితి ఆశయాలను, నియమాలను అతిక్రమించాయి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ శాంతి కోసం, ప్రపంచ దేశాల మధ్య సహకారం కోసం ఐక్యరాజ్యసమితి కావాలన్న భావనకు బలం చేకూరింది. 24-10-1945 న ఐక్యరాజ్య సమితి చార్టర్ అమలు కొచ్చింది 191 దేశాల సభ్యత్వమున్న దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.

"మీ శరీరం కన్నా మనసు బాగా అలసిపోయి నట్లుంది. ఏమీ ఆలోచించ కుండా కాసేపు పడుకోండి. భోజనం సమ యానికిలేపుతాను. ఇక్కడ తోటపనీ, భజనలూ చాలా ప్రశాంతంగా గడిచిపోతుందిలే!. గొంతు తగ్గించి, ఆ సంసార ఝుంఝాటం కన్నా ఇదే నయం అనిపిస్తుంది. చెప్పింది సుంద రమ్మ.

'ఇంత వరకూ తను ఒక్క మాట మాట్లాడక పోయినా ఆమె చూపించే అభిమానానికి శాంతమ్మ మనసు తేలికపడింది. ఇక్కడికి వచ్చాక అందరూ ఇలాగే ఉంటారేమో! అనుకుని కళ్ళు మూసుకుంది శాంతమ్మ.

"మొన్న పులిహోరలో వేయవలసిన పోపు పరమాన్నంలో వేశారు. కాఫీపొడి వేయడానికి టీపొడి వేస్తారు. ఒకరోజు పాలు తోడుపెట్టడమే మర్చిపోతారు. కూరలో అసలు ఉప్పు వేయడమే మర్చిపోతారు! పులుసులో రెండుసార్లు వేస్తారు. రేపు కూరపొడి అనుకుని ఏ ఎలకలమందో వేస్తే అందరం చచ్చూరుకుంటాం. పిల్లవాడి పాలలో ఏమైనా కలిపితే? అమ్మో! ఈవిడ్ని భరించడం ఇక నావల్ల కాదు. ఈవిడ మతి మరుపుతో మనం చావు కొని తెచ్చుకోలేం కదా! ఈవిడ్ని తీసుకెళ్ళి ఆ వృద్ధాశ్రమంలో చేర్పిస్తే కానీ నేను పచ్చి మంచినీళ్ళు ముట్టను. కంట్లోపువ్వుకో, మతిమరుపుకో వాళ్ళే.

"శాంతమ్మా! గతాన్ని తలచుకుని బాధపడకు అన్నీ మర్చిపో హాయిగా నిద్రపో. రేపు మాట్లాడుకుందాం. నీ కడుపులో బాధ చెప్పుకుంటే కొంత దుఃఖం తగ్గుతుంది. నాకు తెలుసు. ఈరోజుకి విశ్రాంతి తీసుకో! ఆప్యాయంగా తల నిమురుతూ , కళ్ళు తుడుస్తుంటే తల్లి ప్రేమ గుర్తువచ్చి ఆమె ఒళ్ళో

పడుకున్నట్లే ప్రశాంతంగా నిద్రపోయింది శాంతమ్మ.

సుందరమ్మ విరక్తిగా నవ్వుకుంది ఏస్త్రీచరిత్ర చూసినా ఏముంది గర్వకారణం! స్త్రీ జాతి సమస్తం పరపీడన పరాయణత్వం!

తనకి ఇద్దరు కొడుకులూ, కోడళ్ళు మనవలూ, కూతుళ్ళూ అల్లుళ్ళూ, తోబుట్టువులూ అందరూ ఉండికూడా ఎవరూ లేరని చెప్పి, ఇక్కడ చేరింది. ఇంతకన్నా దౌర్భాగ్యం ఇంకేముంటుంది? తనేకాదు ఇక్కడ చేరేవాళ్ళందరిదీ ఒక్కొక్కరిదీ ఒక్కో కథ! వినడానికి బాగానే ఉంటాయి. అనుభవిస్తేనే తెలుస్తుంది అదెంత నరకమో! ఏదైనా తన దాకా వస్తే కానీ తెలియదని పెద్దలు ఊరికే అనలేదు.

హరిత ఆఫీసులో బిజీగా ఉంది. తల్లి దగ్గర నుండి ఫోన్ వచ్చింది'సాయంత్రం ఇంటికి వెళ్ళేముందు ఒక్కసారి వచ్చివెళ్ళమని.

హరిత భర్తకి తను తల్లి దగ్గరికి వెడుతున్నట్లు ఫోన్ చేసి, స్కూలు కెళ్ళి బాబును తీసుకుని పుట్టింటికి వెళ్ళింది.

'వచ్చావాఅమ్మా! ఏరా కన్నా! ఏలా ఉన్నావు? మనవడిని దగ్గరకు తీసుకుని "అల్లుడుగారు ఏలా ఉన్నారు? " అంది సుమిత్ర.

అందరూ బాగానే ఉన్నారు కానీ నువ్వేమిటమ్మా ఇలా అయిపోయావు? ఎందుకు రమ్మని ఫోన్ చేశావు? ఎలా ఉన్నావోనని ఎంత కంగారు పడ్డానో తెలుసా? "హరిత గబగబా అంటుంటే సుమిత్ర అదోలా చూడడం హరిత గమనించలేదు.

"ఏం చెప్పమంటావమ్మా? నాకు లంగ్ కేన్సర్ కదా! 'ఇది తగ్గేది ఎలాగూ లేదు, దీనికి వేలకి వేలుపోసి వైద్యం చేయించడం ఎందుకు? ఆవిడ్ని తీసుకెళ్ళి ఏకేన్సరు హస్పిటల్ లోనో చేర్పించి చేతులు దులుపుకోండి. ఈవిడకి చాకిరీ చేయడం నావల్లకాదందమ్మా మీ వదిన. "తల్లి ఎక్కిపడుతుంటే హరితకి కడుపు మండిపోయింది"

"వదిన అంతమాటందా? అన్నయ్య ఊరుకున్నాడా? చిన్నప్పుడు వాడికి ఆనారోగ్యం వస్తే కళ్ళలో ఒత్తులేసుకుని ఎలా చూసుకున్నావో మర్చిపోయాడా? రానీ అడుగుతాను." అంది ఆవేశంగా

ఏం లాభం లేదమ్మా! వాడుకూడా మీవదిన పక్షమే!అది తాన అంటే వాడు తందాన అంటున్నాడు. నేను కేన్సరు హస్పిటల్‌లో చేరిపోయి చావో, బతుకో అక్కడే,"

సుమిత్రకి దుఃఖం ఆగలేదు. హరితకూడా ఏడుస్తూ అమ్మా! మా ఇంటికి వచ్చేయమ్మా! నేనుండగా నువ్వు దిక్కులేని దానిలా కేన్సరు హస్పిటల్‌లో చేరడమేమిటి?" అంది.

"అల్లుడుగారు ఏమంటారో? వాళ్ళమ్మగారిని ఆశ్రమంలో చేర్పించి, నన్ను ఇంటికి తీసుకువెడితే' " సుమిత్ర సందేహంగా చూసింది.

"ఏమి అనరు. మా అత్తగారికీ నీకూ పోలికేమిటమ్మా? ఆవిడ మతిమరుపుతో, కళ్ళు కనిపించక ఎన్నిపొరపాట్లు చేసిందో నీకు చెప్పానుకదమ్మా! అయినా దూరంగా హాస్టల్లో పెట్టి చదివించడంతో ఆయనకీ తల్లీ,బల్లీలాంటి సెంటిమెంట్లేమీ లేవులే చాలా తేలిగ్గా చెప్పేసింది హరిత.

"అమ్మా! అమ్మా! నువ్వు మామ్మని ఆశ్రమానికి పంపినట్లే, అత్తయ్యకూడా అమ్మమ్మని పంపేస్తుందిట! ముసలాళ్ళందరూ అక్కడికే పోతారంట కదా! అమ్మా! పెద్దయ్యాక నువ్వు కూడా వెళ్ళిపోతావా? చిన్నా ముద్దుగా అడిగినా చెంపమీద కొట్టినట్లు కోపంగా చూసింది హరిత నవ్వుతున్న వదినగారికేసి "వదినా! నీకుళ్ళు బుద్ధంతా వాడికిప్పటినుంచే నేర్పిస్తున్నావా' మా అమ్మని నేను తీసుకెడు

**జాన్‌కీట్స్**

అక్టోబర్ 31, 1795 న ప్రసిద్ధుడైన ఇంగ్లీషు కాల్పనిక కవి జాన్‌కీట్స్ లండన్‌లో జన్మించాడు. 'ఓడ్ టు ఏ నైటింగేల్', 'ఓడ్ ఆన్ మెలాంకలీ', 'ఓడ్ ఆన్ ఏ గ్రీషియన్ అర్న్', 'ఎండిమియాన్' 'హైపీరియన్' కావ్యాలు రాశాడు. అనారోగ్యంతో 23-2-1821న చనిపోయాడు. కీట్స్ అకాల మరణానికి దుఃఖించిన షెల్లీ 'ఎడనాయిస్'అనే స్మృతి కావ్యం రాశాడు.

తున్నాను. అమ్మా! నీ పెట్టె సర్దుకో!

"ఆగవమ్మా! అర్థమై గుడా! ఎందుకైనా మంచిది ఒక్క మాట మీ ఆయనకి ఫోన్ చేసి చెబితే మంచిది కాదా! తీరా వెళ్ళాక కాదంటే పాపం మీ అమ్మగారు ఏమైపోతారో? నీ సంగతి సరే అనుకో!'' హరిత వదిన జయంతి దీర్ఘం తీసింది.

''ఆయనేమి అనరు. ఆసంగతి నాకు తెలును. అందరూ నీలాంటి, అన్నయ్య లాంటి వాళ్ళే అనుకోకు బావిలో కప్పల్లా!

హరిత తల్లినీ, కొడుకునీ తీసుకొని ఆటో ఎక్కి వెళ్ళి పోయాక జయంతీ, హరిత అన్నయ్య సుధాకరూ పడీపడీ నవ్వుకున్నరు.

"ఏమైనా నువ్వు మరీ సాహసం చేస్తున్నావు జయా! వాళ్ళ మధ్య గొడవ పెరిగి, విడాకుల దాకా వెడితే?"

"వెళ్ళనీ! మనం లేమా? ఉన్న విషయం చెప్పేద్దాం" జయంతి చాలా తెలిగ్గా చెప్పేసింది కానీ అన్నీ అనుకున్నట్లు జరగవనీ, ఒకోసారి తమాషాకి చేసేవని వికటిస్తే విషాదమే మిగులుతుందనీ తెలుసుకునే సరికి అంతా అయిపోతుంది.

"చూశావా వేణూ! మా అన్నయ్యా, వదినా ఏం చేశారో? అమ్మకి కేన్సరని.." "హస్పిటల్‌లో చేరుద్దామనుకున్నారు! అందులో తప్పేం ఉంది? " వేణు చాలా సీరియస్‌గా అన్నాడు.

హరిత హతుశురాలైంది"అదికాదు వేణూ? హస్పిటల్‌లో చేర్చడం కాదు, వదిలేద్దాం అనుకున్నారు.

"అందరూ నీలాగానే ఆలోచిస్తారని ఎలా అనుకున్నావు? అక్కడ ట్రీట్‌మెంట్ బాగా ఉంటుందని వేలకి వేలు ఖర్చు పెట్టి ట్రీట్‌మెంట్ ఇప్పిద్దామనుకుంటే నువ్వు ఇక్కడికి

> **దయానంద సరస్వతి**
>
> అసలు పేరు మూల్ శంకర్. శృంగేరి పీఠాధిపతి పరమానంద సరస్వతి సమక్షంలో సన్యాసం స్వీకరించగా వీరికి 'దయానంద సరస్వతి' అని నామ కరణం చేశారు. విగ్రహారాధన, కులభేదాలు, కర్మకాండ, ఇతర మూఢా భావ్య భూమిక గ్రంధాలు రచించారు. 1857లో బొంబాయిలో 'ఆర్య సమాజాన్ని' స్థాపించారు. మూఢాచారాల నిర్మూలనకు, అంటరాని తనం నిర్మూలనకు ఆర్యసమాజం గణనీయమైన సేవచేసింది. ఈయన 'ఇండియన్ లూథర్' గా పేరు పొందారు.

తీసుకొచ్చావేమిటి? మన దగ్గర అంత డబ్బు ఎక్కడుంది? అయినా మీవదిన హస్పిటల్‌లో చేరుస్తానంది కానీ నీలా ఆశ్రమంలో చేరుస్తాననలేదుగా!"

వేణు సీరియస్‌గా అంటుంటే హరిత విస్తుపోయింది 'ఎంతో సౌమ్యంగా ఉండే వేణుయేనా ఇలా మాట్లాడేది? తల్లిని ఆశ్రమంలో చేర్పించినందుకు నిజంగాఫీలవుతున్నాడా?

''పోనీలేమ్మా! నాతలరాత ఎలా ఉంటే అలా జరుగుతుంది. నా మూలంగా మీ ఇద్దరూ దెబ్బలాడుకోవడం ఎందుకు? నేవెళ్ళిపోతాను" సావిత్రి కళ్ళు తుడుచుకుంటూ పెట్టె తీసుకోబోయింది.

"నువ్వుండమ్మా! నువ్వు నాదగ్గరే ఉంటావు. ఎవరేమనుకున్నా నాకు సంబంధం లేదు. నేను సంపాదిస్తున్నాను. నీకు నాదగ్గరుంచుకునే వైద్యం చేయిస్తాను" హరిత తన నిర్ణయానికి తిరుగులేదన్నట్లు ఖచ్చితంగా చెప్పింది.

"నేనేనా సంపాదన లేని వాడిని? నేనూ వెళ్ళి మా అమ్మని తీసుకువచ్చి కంటి ఆపరేషన్ చేయించి, మతిమరుపుకు మందిప్పిస్తాను " వేణు సీరియస్‌గానూ, తను చేసిన పనికి పశ్చాత్తాపంతోనూ అన్నాడు.

"మీ అమ్మని తీసుకువస్తే నీకూ, నాకూ, ఏసంబంధమూ ఉండదు. ఆవిషయం మర్చిపోకు" హరిత రెచ్చిపోయింది.

''ఆమాటే నేనూ అంటే?'' వేణుకూడా రెచ్చిపోయాడు.

"నిన్ను హాస్టల్లో పెట్టి చదివించిన ఆవిడకూ కళ్ళల్లో ఒత్తులేసుకుని మమ్మల్ని గుండెల్లో పెట్టుకుని పెంచిన మాఅమ్మకూ పోటీయా;"

"మా అమ్మ హాస్టల్లో పెట్టి చదివించిందనే నీకు తెలుసు. మాఇంట్లో పరిస్థితిని బట్టి నేను ఇంట్లో ఉంటే చదువు సాగదనీ, ఎంతో కష్టపడి అక్కడా, ఇక్కడా పనిచేసి నన్ను హాస్టల్లో పెట్టి చదివించిందంటే

నేను వృద్ధిలోకి రావాలనే కానీ నన్ను దూరంగా ఉంచాలని కాదు. అందుకు ఆవిడెంత తల్లడిల్లిపోయిందో ఒకన్నతల్లిగా నీకు నేను చెప్పక్కరలేదనుకుంటాను" దుఃఖంతో వేణు గొంతు పూడిపోయింది. నిజానికి రోజూ గొడవలతో తల్లి నొచ్చుకోకూడదనీ, ఆమెని ఆశ్రమంలో చేరిస్తేనే ఆమేకీ, తనకీమనశ్శాంతి దొరుకుతుందనే చేర్పించాడు కానీ తల్లిమీద జాలీ ప్రేమా లేకకాదు.

"అయితే మీ నిర్ణయం మారదన్నమాట !" సీరియస్‌గా అంది.

"మారేదాన్ని నిర్ణయం అనరు చపలత్వం అంటారు."

"మీకు ప్రేమించిన నాకన్నా మీ కన్నతల్లి ఎక్కువైనపుడు మన ప్రేమకి అర్థం లేదు మన పెళ్ళికి పరమార్థములేదు గుడ్‌బై !" అని బట్టలు సర్దుకోసాగింది హరిత.

"అమ్మా !నామాటవిను నా కోసం నీజీవితాన్ని నాశనం చేసుకోకు నేను ఇంకా ఎన్నాళ్ళోబ్రతకను" సుమిత్ర ఎన్నోవిధాల నచ్చజెప్పడానికి ప్రయత్నించింది.

"అమ్మా!నువ్వింకేంచెప్పకు అయినా దెబ్బ కొట్టింది నామీద కాదు ! ప్రేమమీద! నమ్మకంమీద! నామనసు విరిగిపోయింది. ఇక ఎవరేంచెప్పినా అతకదు తల్లినీ కొడుకునీ తీసుకుని బయల్దేరింది హరిత వెళ్ళిపోవడానికి.

"ఆగు ! బాబు నాకొడుకు ఈ ఇంటికి వారసుడు!వాడిని ఇక్కడ వదిలివెళ్ళు కోపంగా అన్నాడు.

"బాబు నేను నవమాసాలూ మోసి కన్నబిడ్డ నాకొడుకు చిన్నపిల్లలు తల్లి దగ్గర ఉండటమే సహజం! నీకు వారసుడు కావాలంటే మళ్ళీ పెళ్ళిచేసుకో "హరిత నిక్కచ్చిగాఅంది.

"నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకుంటే నీకూ పుడతారు పిల్లలు కానీ వీడుమాత్రం నా వంశోద్ధారకుడే అవుతాడు.

"వేణూ! మళ్ళీపెళ్ళి !నీలాంటి మగవాడిని చూశాక కూడా మళ్ళీ పెళ్ళి చేసుకుంటానా ?నాకు పెళ్ళి మీద ప్రేమమీద కూడా నమ్మకంపోయింది. ఈ జీవితం ఇంతే !బాబునివదిలేయ్ ప్లీజ్ నేను నిన్ను ఇంకేమీ అడగను" అహాన్ని చంపుకుని కాళ్ళ బేరానికి వచ్చింది.

"అమ్మా నేను నీకు కావాలని ఉన్నట్లే నానమ్మకీ నాన్నకావాలని ఉండదా? మరి నానమ్మ నెందుకు నాన్న దగ్గరనుంచీ పంపేశావు?"అనుకోని చిన్నూ ప్రశ్నకి అందరూ తెల్లబోయారు.

"బాబూ!నీకు అమ్మ కావాలావద్దా?" ముందుగా తేరుకున్న హరిత కోపంగాఅడిగింది.

"నాన్నకిఅమ్మ వద్దంటే నాకూ వద్దు "బాబు ఏడుస్తున్న ఈ హఠాత్పరిణామాన్ని హరిత తట్టుకోలేకపోయింది.

"నీకు అప్పుడే అమ్మ వద్దుట్రా ? వేలెడులేవు వెధవా!"ఆవేశంలోఒళ్ళు మర్చిపోయి ఇష్టం వచ్చినట్లు కొట్టసాగింది హరిత.

వేణు తేరుకుని బాబుని విడదేశాడు "నీకేమన్నా మతి పోయిందా?అభంశుభం తెలియని పసివాణ్ణి ఎందుకు కొడతావు ?

"కొడతానో !చంపుతానో! వాడెంత పెద్ద పెద్దమాటలు మాట్లాడుతున్నాడు? నేపోమాపో చావబోయే ఆ ముసలి దాన్ని "

"నోర్ముయ్" భార్యని కొట్టడానికి చెయ్యెత్తిన వేణు ఫోన్ రింగవడంతో ఆగిపోయాడు.

ఫోన్ లో చెప్పిందివిని "అమ్మా" అంటూ కుప్ప కూలి పోయాడు వేణు అతని దుఃఖానికి అంతంలేదు

" ఏమైందివేణు ?" అత్తగారి ప్రశ్నకి 'అమ్మకు హార్టెటాక్ వచ్చి నిద్రలోనే పోయిందట. ఆవిడని అక్కడ చేర్పించినందుకు నాకు జీవితాంతం మనశ్శాంతిదూరం చేసినురీవెళ్ళిపోయింది. అమ్మా! అమ్మా! నాలాంటి కొడుకుకు సరైనశిక్షే విధించావమ్మ! హరితా! వెళ్ళూ నువ్వు నాకళ్ళముందునించి వెళ్ళిపో! నాతల్లిని దూరం చేసిన నిన్ను జీవితాంతం క్షమించలేను వెళ్ళు! నీకొడుకుని తీసుకుని వెళ్ళిపో! వాడిని కూడా తల్లి ప్రేమకు దూరం చేసి పాపం చేయలేను అంతా వెళ్ళిపొండి ప్లీజ్ ! అమ్మా !"అంటూ ఏడుస్తూ కారెక్కాడు తల్లిని చూడడానికి కాదు చావులోనే శాంతిని వెతుక్కున్న ఓ ఆడదాన్నిచూడడానికి.★